

Regd No. M. 1118

సంపుటం 49 సంచిక 236

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO



గురువారం 29-11-1962 ★★ THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

కాశ్మీర్ జనవాక్య సేకరణ విషయంలో పాకిస్తాన్ మొండిపట్టు

భారత్‌తో సయోధ్యకు అయూబ్ పరితపిస్తున్నారు: శాండీస్ వాత్యం విఫలమయ్యే సూచన

రావల్పిండి నవంబర్ 28

కాశ్మీర్ సమస్య విషయంలో జనవాక్యానికి ఒప్పుకొంటూ విస్పష్టమైన ప్రతిపాదన లేమన్నా వుంటే తప్ప, ఇక ఆ సమస్యనుగురించి ఏవిధమైన మంతనాలకు పాకిస్తాన్ ఆమోదించదని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు పేర్కొంటున్నారు.

భారత్ - పాకిస్తాన్ సమస్యనుగూర్చి అల్జీరియా అధ్యక్షులు జరిపే కృషి సఫలం కావాలనీ, జనవాక్యాన్ని గురించి కూడా ఆధికార ప్రతిపత్తి గల పెద్దల పాలనక్రమం ప్రతిపాదనలు వస్తేనే చర్చించేముఖం చూడటం జరుగుతుందనీ పాకిస్తాన్ ప్రభుత్వము, ఇంకా ఇతరులు కూడా భావిస్తున్నట్లు వీరు తెలుపుతున్నారు.

భారత-చైనా దండయాత్రి విషయంలో పాకిస్తాన్ తన ఇప్పటి వైఖరిని ఎలాగు కొప్పి వాడుకుంటూనే ఆనకోవలేదనీ, అంగుళం కూడా శ్రీ కాండీస్ అలాంటి ప్రయత్నం ఏమీ చేసినా అది గూడా విఫలం అవుతుందని మరికొందరు అంటున్నారు.

ఇందుకు కారణం ఏమంటే విదేశాలు, ముఖ్యంగా అంతర్జాతీయులు అనుకుంటున్నారు, కశ్మీరులో తిరుబాటు జరిగినట్లు, ప్రభుత్వ యంత్రాంగం తీవ్ర క్షీణించి పోయే పరిస్థితి నెర్పడి వున్నదనుట కల్లలని చెప్పి ప్రజలను కూడగట్టుకోడానికి పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ ఈ విధానానికి తెరబడినదని గూడా తెలియవస్తున్నది.

బ్రిటిష్ కామన్‌వెల్త్ వ్యవహారాల మంత్రి శ్రీ డంకన్ శాండీస్ గతరాత్రి కిచ్చలకు చేరుకున్నారు. ఇవ్వాళ ఆయన పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో మాట్లాడుతారు.

ఇక్కడవుండగా ఆయన పాక్ విదేశాంగ మంత్రివికూడా కలుసుకుంటారు.

ఆయన ఇక్కడనుండి రాగానే విలేఖరులు శ్రీ నెహ్రూతో ఆయన జరిపిన మంతనాలను గుర్తించి ప్రశ్నించారు. ఆ ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పడానికి నిరాకరించారు.

భారత్ - పాకిస్తాన్‌ల మధ్య సయోధ్యకోసం చేయగల ప్రయత్నాలను గురించి వేసిన ప్రశ్నలకు కూడా ఆయన సమాధానం చెప్పలేదు.

"ఇద్దరు మిత్రుల మధ్య తమకిష్టమైనట్లు ఏర్పడ్డ సమస్యలు, వారు కూర్చుని మాట్లాడుకోవటం మంచిది. ఆ పని చేయడానికే నేను వచ్చాను" అని ఆయన చెప్పారు.

ఢిల్లీ నుంచి బయలుదేరేముందు ఆయన భారత విదేశాంగ కార్యదర్శి శ్రీ కేశాయిలో మంతనాలు జరిపారు.

కాశ్మీర్ విషయంలో పాక్ మూలసూత్రాలకు తాను పిద్దంగా లేనని, ఆ వాక్యం జరపడాన్ని గురించి అధికారంగల వ్యక్తి దగ్గిరనుండి వినవస్తే, అప్పుడే ఏమన్నా ప్రత్యేకమైన ప్రతిపాదనలు వస్తే, అప్పుడే ఏమన్నా అంగీకారమైనా అయూబ్ ఖాన్ అంటున్నట్లు ఇక్కడి అభిజ్ఞులు పేర్కొంటున్నారు.

వార్సా మంత్రులతో ఫూటో విమర్శ

రావల్పిండి, నవంబర్ 28: భారత-పాకిస్తాన్ సమస్యలను సరాసరి మనలో మనమ్యాలు కలిసి పరిష్కరించుకోవటమే ఉత్తమమైన పద్ధతి" అని పాకిస్తాన్ పరిశ్రమలమంత్రి శ్రీ జుల్ఫికార్ ఆలీభుట్టో నిన్న పాకిస్తాన్ పార్లమెంటులో అన్నారు.

భారత - చైనా సంఘర్షణపై జరిగిన చర్చ సందర్భంగా మాట్లాడుతూ, చైనా వాక్సినేతోనే గాక, భారత్ తోటికూడ యుద్ధపూర్వకమైన స్నేహసంబంధాలు కోరుతున్నదని భుట్టో అన్నారు.

అయన ఇంకా యిలా అన్నారు.

[illegible]

[illegible] అన్నారు. "ఇప్పుడు ఆలోచించవలసిన విషయం ఏమిటంటే, ఆ పని ఎలా చేయగలం అనేదే" అన్నారు.

పాకిస్తాన్ పరిశ్రమలమంత్రి [illegible] ఆయన అంటున్నట్లు ఇక్కడి అభిజ్ఞులు పేర్కొంటున్నారు.

సంశయాలకు చైనా సమాధానం

ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు అధికారి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 28: యుద్ధ విరమణ [illegible] భారత్ తరఫున కోరిన సమాధానాలు చైనా సమాధానం పంపించినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి [illegible] వెల్లడించారు.

నిన్న [illegible] సమాధానం అందినప్పటికీ ప్రభుత్వం ప్రభుత్వం దానిని పరిశీలిస్తున్నదనీ గూడా ఆయన చెప్పారు.

అయితే దీనికి భారత ప్రభుత్వం ఎప్పుడు సమాధానం పంపేది అనేది [illegible] చెప్పారు.

[illegible] "ఇప్పుడు ఇక్కడ [illegible] లేదు" అని ఆయన సమాధానం చెప్పారు.

కొలంబో ఆహ్వానం: నాసర్ సంకోచం

కైరో, నవంబరు 28: చైనా-భారత సరిహద్దు వివాదం పరిష్కారానికి తోడుపడేవి నూనవలను పెకింగ్ మూలపుట్టుగా తిరస్కరించిన కారణంచేత కొలంబో పథకపట్ల శ్రీ నాసర్ అంతే ఉత్సాహం చూపించడం లేదని ఇక్కడి పరిశీలకులు పేర్కొంటున్నారు. ఈ వ్యవహారంలో కొంతవివాదజరిగి, ఆఫ్రో ఆసియా రాజ్యాల అభిప్రాయాలను చైనా గౌరవించే ఎత్తు కన్పిస్తే తప్ప ఈ సమావేశంజరిగి లాభం లేదనుగూడా శ్రీ నాసర్ భావిస్తున్నట్లు తెలియవస్తున్నది.

[illegible] ఇలా ఇంతకుముందున్నదో పంపించి వుండలేదు. పాశ్చాత్యుల మైత్రితో పంపిస్తే [illegible] భారత్ చేదుస్తుంది. పాకిస్తాన్‌లో తాటస్థ్యం నివారిస్తే [illegible] పోయింది. ఒక ఉపఖండంలోని విభిన్న విధానాలు అనుసరిస్తున్న రెండు దేశాల పరిస్థితి యిలా వుండటము హర్షాస్పదం కాదనే నిజంగా యిది అపూర్వ సంఘటనల ఫలితమే."

కొలంబోసభ: కైరో ఆక్రాల అనిశ్చయస్థితి

నాసర్‌కు చౌ లేఖ: ఇండోనేషియాకు కొన్ని ప్రతిపాదనలతో పెకింగ్‌నుంచి దూత

కైరో, నవంబరు 28: భారత-చైనా సరిహద్దు వివాదం పరిష్కారం నిమిత్తం కొలంబోలో జరిగబోయే సమావేశానికి ముందటి వారంలో జరగనున్న ఆఫ్రో ఆసియా రాజ్యాల సమావేశంపై చైనా ప్రధాని శ్రీ చౌ-ఎన్-లై ఆఫ్రో రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్‌కు ఒక ముఖ్యమైన లేఖను వ్రాసినట్లు తెలుస్తున్నది.

ఈ లేఖను కైరోలోని చైనా రాయబారి పెకింగ్‌నుంచి స్వయంగా తెచ్చి శ్రీ నాసర్‌కు ఇచ్చినట్లు అధికార వర్గాలవారు పేర్కొంటున్నారు.

బర్మా అధ్యక్షుడు జనరల్ నీవిన్ కూడా ఈ సరిహద్దు వివాదంపై శ్రీ నాసర్‌కు ఒక లేఖను వ్రాశారు. కొలంబో ఇయూ ప్రతిపాదనలు శ్రీ నీవిన్ ఆఫ్రో రిపబ్లిక్ అధ్యక్షుడికి వ్రాసిన లేఖ నిన్నటికే చేరింది.

కొలంబోలో జరగనున్న 6 రాజ్యాల సమావేశానికి రావలసిందిగా శ్రీ నాసర్‌కు ఆహ్వానం వచ్చింది గాని, ఆయన దానికి ఇంకా సమాధానం వ్రాసినట్లు మాత్రం కన్పించడంలేదు.

ఘనా అధ్యక్షుడు డా॥ న్క్రుమా గూడా ఇంగా జీవితి పిమ్ హోటలు ఆవ్వానాన్ని అంగీకరిస్తూ ప్రత్యుత్తరించినట్లు కన్పించడం లేదు. గూడా ఇక్కడ పేర్కొనబడుతున్నది.

బర్మా రాజధాని నుంచి వస్తున్న వార్తలను బట్టి పెకింగ్ ప్రభుత్వం సరిహద్దు తగాదా విషయం పై విస్పష్టమైన మూల ప్రతిపాదనలగురించి మాట్లాడటానికి ఇండోనేషియాకు ఒకదూతను పంపిస్తున్నట్లు, అక్కడి విదేశాంగ మంత్రి శ్రీ సుబందిరియో కేసు తెలియజేశారు.

భారత్ చైనా యుద్ధవిరమణ విషయంలో పెకింగ్ ప్రభుత్వం ప్రతిపాదనలు తప్పకుండా అవలు జరగుతుందని చైనా విదేశాంగమంత్రి శ్రీ చెన్ యీ నవంబరు 28న ఒక ప్రకటనచేశారు.

చైనా-భారతదేశాలమధ్య గుర్తుంచి విస్తరించకుండా చైనా చేయగలిగిందంతా చేసి ఉందని ఆయన ఈ సందర్భంలో అన్నారు.

నౌకాబలంలో రష్యా ఆధిక్యత

అమెరికాకు 176 ఉంటే, సోవియెట్‌కు 465 యుద్ధనౌకలున్నట్లు వెల్లడి

లండన్, నవంబరు 28: రష్యాకు ఇప్పుడు 27 దాకా అణుశక్తి జలాంతర్గాములు వున్నాయని, ఎటూ లేదన్నా పాలకు 6-7 చొప్పున ఇట్టి జలాంతర్గాములను రష్యా నిర్మిస్తున్నదని ప్రపంచ యుద్ధ నౌకలపై 'జేన్స్' వార్షిక సంపుటిలో చివ (గంథంలో ఇల్లడి చేయబడింది.

రష్యా ఈ జలాంతర్గాములు మూడు కొత్త రకాలలో నిర్మింపబడుతున్నట్లు ఇంగులో గ్రంథకర్తలు చెబుతున్నారు. వీటిలో ఒకటి క్షిపణులను మోసుకుపోయేందుకు వీలుగా, ఇంకొకటి కిరు నౌకలను నాశనం చేసేందుకు వీలుగా నిర్మింపబడుతున్నట్లు గూడా ఇంగులో ఇల్లడి చేయబడింది.

ప్రస్తుతం ప్రచారంలో వున్న రష్యా జలాంతర్గాములు 80 దాకా వున్నాయి. ఇంగులో 10 అణుశక్తి జలాంతర్గాములు. ఇవి అన్నీ బోలు తాపాన్నీ ప్రయోగించుటకు.

రష్యా నౌకాబలం, జలాంతర్గాముల సహా 465 నౌకలదాకా వున్నట్లు, అమెరికా నౌకాబలంకన్నా ఇది కేవలం మంచి మైన నౌకాబలం అయినట్లు గూడా ఇల్లడి చేయబడింది.

అయితే అమెరికాకు 26 అణుశక్తి జలాంతర్గాములు వున్నాయి. ఇటా 81 జలాంతర్గాములదాకా అమలులోకి తీసుకురావాలని అమెరికా ఆశపడుతున్నది.

అమెరికా నౌకాబలంలో 176 నౌకలు వున్నాయి.

నిరాయుధీకరణకు రష్యా సంసిద్ధత

జెనీవా, నవంబర్ 27: 1963 జనవరి 1 నాటికి అణ్వస్త్రప్రయోగపరీక్షలను పూర్తిగా నిలుపుదలచెయ్యడానికి, నిరాయుధీకరణ విషయంలో పాశ్చాత్యరాజ్యాలు ఒక ఒప్పందానికి రావడానికి తగినన్ని మినహాయింపులకు రష్యా సిద్ధంగావున్నదని ఈ జెనీవాసమావేశంలో పాల్గొంటున్న సోవియెట్ ఉపప్రతినిధి శ్రీ వి. రోషిన్ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

17 రాజ్యాల నిరాయుధీకరణ ప్రధాన సమావేశం ఆవంతరం విలేఖరులతో గోష్ఠి చేస్తూ ఆయన ఈ ముఖ్యాంశాలను పేర్కొన్నారు.

(1) నిరాయుధీకరణ మొదటి దశలో రాకెట్ వాహకాల సన్నింటిని నాశనం చేయాలని రష్యా కోరదు.

(2) న్యూక్లియర్ ఆయుధాలను మిగిలిన దశలో కొలగించడానికి సమ్మతిస్తుంది.

(3) క్షిపణాస్త్రాలు తిరిగివచ్చే విషయంలో అమెరికా ప్రతిపాదనను ఆమోదిస్తుంది.

(4) సైన్యాల తగ్గింపు విషయంలో అమెరికా కోరుతున్నట్లు 19 లక్షలకు తగ్గించాలని అమెరికా సూచించింది.

(5) మామూలు ఆయుధాల తగ్గింపు

ఆర్టిస్ట్స్, నవంబరు 28: కనీసం 7000 పిల్లదాకా మానవకంకాళం మార్టు ఆర్టిసియాలోని పెట్రిఫైలో ఘోరమైన చిత్రాన్ని ఒకరోజుపాటు [illegible] పారేసింది. [illegible] ముందుకాలంనాటి ఒక నగరం ధ్వంసమైనట్లుగా ఈ శవం కైకపడింది.

దేశరక్షణకు ఆయుధాలు ఎంత ముఖ్యమో ఫ్యాక్టరీలూ, వ్యవసాయక్షేత్రాలూ అంత ముఖ్యమే!

బెజీలియన్ విమానప్రమాదంలో 97 మంది మృతి

లిమా, నవంబరు 28: బ్రెజిలియన్ బోయింగ్ 707 విమానానికి నిన్న ఇక్కడ వాటిల్లిన ప్రమాదంలో అందులో ప్రయాణంచేస్తున్న 97 మంది మరణించారు.

ఈ ప్రమాదానికి [illegible] ఎవ్వరూ బతికినట్లు లేదని వెలువడిన అధికారులు ప్రకటించారు.

లిమాకుపడమటంలో క్యూ దాకా 5 డిగ్రీలకు కొట్టుకొని ఈ విమానం దెబ్బతిన్నదనిగూడా ఈ అధికారులు పేర్కొంటున్నారు.

ప్రమాదం జరిగిన అవంతరం ఈ విమానంలోని [illegible] ఇంధనం [illegible] ఇంధనం [illegible] అయ్యిందని అప్పటికే [illegible] పోయింది.

ఈ విమానం [illegible] ఎయిర్ లైన్సు వారిది. నిన్న ఉదయం 8.30 గంటలకు లిమాలో బయలుదేరింది. ఇందులో ప్రయాణీకులసంఖ్య 80; విమానికులు 17 మంది.

ఇది రియోడెజనీరోనుంచి [illegible] ప్రయాణం [illegible] ఈ ప్రమాదం జరిగింది.

బ్రెజిలియన్ కాలమానం ప్రకారం ఉదయం 9-14 దాకా ఈ విమానం ఆచూకీ తెలుసుకున్నట్లు [illegible] ఆ తర్వాత అంతు లేదు.

ఈ విమానం బగోటా, లిమా, మెక్సికోసిటీలలో ఆగవలసివుంది.

ఇందులో ప్రయాణంచేస్తున్న వారి జాబితా వారికి న్యూయార్క్ కార్యాలయానికి ఇంకా చేరలేదు.

బోయింగ్ 707 విమానాలకు [illegible] ఘోరమైన ప్రమాదాలలో ఇది మొదటి మరియు [illegible] ప్రమాదం. ఇంతకు ముందు [illegible] విమానం [illegible] ఆ తర్వాత [illegible] అప్పుడు 111 మంది ప్రయాణీకులూ మరణించారు.

టోకియోలో విదేశీ ఉన్నతాధికారులతో భారత ప్రతినిధివర్గం చర్చలు

చైనా ప్రతిపాదనల అంతర్యం వివరణ: నాసర్‌తో సమావేశానికి ఏర్పాట్లు

కైరో, నవంబరు 27: భారత-చైనా సరిహద్దు వివాదంలో భారత దేశం వాదం ఏమిటో వివరించేందుకు భారత విదేశీ వ్యవహారాలశాఖ ప్రదాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ నేడు ఇక్కడ అరబ్ రిపబ్లిక్ ఉన్నతాధికారులతో చర్చలు ప్రారంభించారు.

శ్రీ నెహ్రూ ఈ ఉదయం అరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి శ్రీ మహమ్మద్ ఫౌజీని కలుసుకున్నారు. పాలనాంత్రం అరబ్ రిపబ్లిక్ కార్యనిర్వహణ మండలి అధ్యక్షుడు శ్రీ అలీసబ్రీతో మంతనాలు జరుపుతారు.

భారత - చైనా సరిహద్దులో ఉద్రిక్తతను తగ్గించేందుకుగాను ఆ ఉభయ దేశాలపట్ల ఆఫ్రికా ఆసియా రాజ్యాలు సమిష్టిగా అనుసరించదగు విధానాన్ని రూపొందించే సమిత్తం సింహళీ ప్రధాని ఒక సమావేశం ఏర్పాటుచేయదలచారు. ఈ సమావేశానికి హాజరుకావలసిందిగా ఆమె ఆహ్వానించిన అరు దేశాలలో అరబ్ రిపబ్లిక్ ఒకటి. బర్మా, ఇండోనేషియా, కాంబోడియా, ఘనా దేశాలకు కూడా ఆహ్వానాలు వెళ్లాయి.

కేవు ఇక్కడకు వస్తున్న భారతి వ్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్‌తో కలసి శ్రీ నెహ్రూ భారతప్రభుత్వ వాదాన్ని అధ్యక్షుడు శ్రీ నాసర్‌కు వివరిస్తారు. అనంతరం ఘనా నిర్మాణ దేశం అధ్యక్షుడు డా॥ క్వామే న్క్రుమాను కలుసుకుంటారు.

ఇలాంటి ప్రతినిధివర్గమే మరికొన్ని కొలంబో, రంగూన్, నోమ్‌పెన్, జకార్తా నగరాలకు బయలుదేరివెడుతోంది. భారత ప్రభుత్వ విదేశీవ్యవహారాలశాఖ సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్, వారి రాజకీయ విభాగం డైరెక్టర్ డా॥ ఎస్. గోపాల్ ఈ ప్రతినిధివర్గ సభ్యులు.

కొలంబో సమావేశం ఆయా రాజ్యాల అధికారుల హోదాలో జరుగకపోయినప్పటికీ ఘనా అధ్యక్షుడు శ్రీ న్క్రుమా ప్రస్తుతం ఆఫ్రికా విడిచివెళ్లే అవకాశంలేదు. శ్రీ నాసర్ ఎమెన్ సైనికపరిణామాలలోనూ, ఇతర వ్యవహారాలలోనూ నిమగ్నులై ఉన్నారు. అందుకోసం శ్రీవాసర్ డిసెంబరు 10న తేదీన అధికార హోదాలో ఘనాలో వెళ్లవలసివుంది.

సమావేశం ప్రధానమంత్రుల స్థాయిలో గాని, విదేశాంగ మంత్రుల స్థాయిలో గాని జరుగవచ్చునని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ నెహ్రూ పి. టి. ఐ విలేఖరితో మాట్లాడుతూ, చైనీయులు అనుసరిస్తున్న పద్ధతులను గూర్చి ఈ ఆరు ఆఫ్రికా ఆసియా రాజ్యాలు సమిష్టిగా ఒక నిర్ణయానికి రావలిసిన సమావేశం నిర్మాణాత్మకంగా వ్యవహరించినట్లవుతుందన్నారు. చైనీయులు భారతదేశం మీద ఒక్కుమ్మడిగా మూడుకోణాలదాడులు-సైనికదాడి, శాంతిదాడి, ప్రచారదాడి జరిపారని ఆయన అన్నారు.

ఈలోగా పెకింగ్‌కు కూడా ఈ ఆరు ఆఫ్రికా ఆసియా రాజ్యాలతోనూ దౌత్యవర్గాల ద్వారానూ, ప్రత్యేక ప్రతినిధివర్గాల ద్వారానూ సమాలోచనలు జరుపుతాయని తెలుస్తోంది.

12 ఏళ్ళ తర్వాత సుప్రీంకోర్టు తీర్పు!

న్యూఢిల్లీ, నవంబరు 27: ఒకానొక క్రిమినల్ కేసును విచారించే అధికారం ఏ కోర్టుకున్నదో ఆ కేసు సుప్రీంకోర్టు 12 ఏళ్ళ తర్వాత నిర్ణయించింది.

వాడుక నివ తివాలా బిళ్ళలను తయారు చేసి అంటేమూ ప్రభుత్వ సొమ్మును కైంకర్యం చేసినట్లు కలకత్తా హైకోర్టు లోని సబ్-జడ్జీ మజిస్ట్రేటు, ఇద్దరు సబ్‌స్టాలపై నేరారోపణ కావించబడింది. ఆ కేసు 1951 లో కలకత్తా చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు కోర్టులో సమోదు చేయబడింది. తర్వాత ప్రత్యేక కోర్టు విచారణకు అప్పజెప్పబడింది.

నిందితులు అభ్యంతరం లేవదీయటంతో ఈ కేసును తిరిగి తమకు, పై రెండు కోర్టులలో ఏదో ఒకదానికి పంపటం జరిగింది. 6 మంది హైకోర్టు ఈ కేసు విచారణను చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటుకు అప్పగించాలని తీర్పు ఇచ్చింది. రాష్ట్రప్రభుత్వం దీనిపై పెట్టుకున్న అప్పీలును స్వీకరించి సుప్రీంకోర్టు ఈ కేసును ప్రత్యేక కోర్టు విచారణకు అప్పజెప్పాలని తీర్పు నిచ్చింది.

"మిగ్" విమానాల సప్లైలో భారత్‌కు రష్యా మొండిచేయి

న్యూఢిల్లీ, నవంబరు 28: భారత్‌కు మిగ్ విమానాలు ఇచ్చేదిలేదని రష్యా ఇప్పుడు అధికారికంగా ఢిల్లీకి తెలియజేసింది.

మిగ్ విమానాలకు బదులు రష్యా భారతదేశానికి హెలికాప్టర్లు, ఎఎన్-12 రకం రవాణా విమానాలు సరఫరా చేయడానికి సిద్ధంగా వున్నట్లు మాస్కోలోని భారత రాయబారి కార్యాలయం భారతప్రభుత్వానికి వర్తమానం అందజేసినట్లు తెలుస్తున్నది.

రష్యా మిగ్ రకం జెట్ విమానాలను సప్లయ్ చేసి ఎనిమిది శ్రీ నెహ్రూ పదే పదే ప్రకటిస్తూ వచ్చారు. ఈ విషయాన్ని ప్రస్తుతం మాస్కోలో వున్న రష్యా భారతి రాయబారి పోవియట్ అధిపతులకు తెలియజేసి గూడా వున్నారు. అయినా రష్యా తనిర్ణయానికి వచ్చింది.

ఇందుకు రష్యా చెబుతున్న కారణాలు ఇట్టివున్నట్లు తెలుస్తున్నది. (1) భారత్‌కు కావలసిన సహాయాన్ని పాశ్చాత్యరాజ్యాలు విధిగాచేస్తాయి. (2) భారతదేశానికి ఇప్పుడు ఆయుధ సహాయంకన్నా ఆర్థికసహాయం ఎక్కువగా కావాలి. అందుకు రష్యాయేగాక, తూర్పు ఐరోపా దేశాలన్నీ సిద్ధంగా వున్నాయి. (3) ఇప్పుడు జెట్ విమానాలు ఇచ్చినవాటిని ఉపయోగించవలసిన అవసరం వుండదు. అవలు భారత దేశం తన రక్షణకు సమాణ ఆయుధాలమీద ఆధారపడినే వాడు.



గడియల పంచాంగం

శ్రీ శుభకృత్తు సం॥ మార్గశిర శు॥ విదియ 1962 నం॥ నవంబరు 29 గురువారం
శు॥ విదియ ప. 1-41; మూల రా. 12-58; వర్జ్యం ఉ. 8-17 ల 8-57 కు; వర్జ్యం రా. 11-17 ల 12-58 కు.
శు॥ తదియ నవంబరు 30 శుక్రవారం
శు॥ తదియ ప. 1-57; పూర్వాషాఢ రా. 1-40; వర్జ్యం ప. 10-51 ల 12-30 కు.

ఆంధ్రపత్రిక

ఒకరులేయని యొనరించిన
పరవర యుపాయము తన మనంబున కగు దా
పొరుగిడు నని సేయకువిని
పదాయణము పరమధర్మపథములు సెల్లన్.
(మహాభారతము)

శ్రీ శుభకృత్తు నం॥ మార్గశిర శు॥ విదియ
గురువారం

శ్రీ లూబ్కే రాక

పశ్చిమ జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ రెండవ అధ్యక్షుడు శ్రీ హెన్రీ లూబ్కే సతీ సమేతంగా భారత దేశంలో పదిరోజులు పర్యటించడానికి వచ్చారు. తొలి అధ్యక్షులు శ్రీ థియోడోర్ హెస్ కూడా పదవీవిరమణానంతరం రెండేళ్లక్రిందట మన దేశాన్ని సందర్శించారు. తొలి అధ్యక్షునివలెనే రెండవ అధ్యక్షుడు కూడా తత్వవేత్త. సామాన్య రైతుకుటుంబంలో జన్మించి స్వశక్తితో ఉన్నతస్థానాన్ని అందుకున్నారు. శ్రీ లూబ్కే వ్యవసాయశాస్త్రంలోను, ఆర్థిక శాస్త్రంలోను పండితుడు. అయినా జర్మనీ మేధావులందరి వలెనే ఈయనకు కూడా తత్వశాస్త్ర ప్రీతి హెచ్చు. తత్వశాస్త్రరీత్యా జర్మనీ మేధావులకు శ్రీ మాక్స్‌ముల్లర్ నాటి నుంచి భారత దేశంతో అవినాభావ సంబంధం ఏర్పడింది. నాటి నుంచి నేటివరకు ఈ అనుబంధం పెరుగుతున్నదేగాని తరగడం లేదు. స్వతంత్ర భారత దేశం ఆర్థిక పురోభివృద్ధికి అనువుగా జర్మన్-భారత దేశాల చిరకాలమైత్రికి చిహ్నంగా, జర్మనీ ఆర్థిక సాంకేతిక సహాయంతో రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం జరిగింది. కనుకనే శ్రీ లూబ్కే భారత పర్యటనకు ప్రత్యేకత వుంది.

భారత దేశం కమ్యూనిస్టు చైనా దురాక్రమణకు గురి అయిన సమయంలో వీరు మన దేశపర్యటనకు వచ్చారు. కమ్యూనిస్టు చైనా దురాక్రమణను ఎదుర్కొనడంలో భారత ప్రజల దృఢసంకల్పాన్ని ఆయన ఈ పర్యటనలో చూడగలరు; ప్రజాస్వామ్య శక్తుల ఉద్యోగు శాంతి ప్రియత్వం కలిగిన భారత దేశం తప్పనిసరి పరిస్థితులలో విధింగా ఆయుధధారణ చేస్తున్నదీ గమనించగలరు. రాష్ట్రపతి రాధాకృష్ణన్ స్వాగతవచనానికి శ్రీ లూబ్కే సమాధానమిస్తూ బలవంతంగా, బాధ్యతారాహిత్యంగా మీ పై దాడి చేసి పెట్టిన ఈ సంఘర్షణలో జర్మనీ ప్రజలు సంపూర్ణ సానుభూతి మీ పట్ల వుంది" అని వారు చేసిన ప్రకటన భారత ప్రజలకు ఎంతగా ఉత్సాహాన్ని ఇచ్చిందో గ్రహించగలరు.

శ్రీ లూబ్కే పట్ల భారత ప్రజానీకానికి వ్యక్తిగతమైన ప్రేమాభిమానాలు కూడా వున్నాయి. వారి జీవిత కృషి గ్రామీణ జీవితానికి, వ్యవసాయ వృత్తికి సంబంధించినది. శ్రీ లూబ్కే పశ్చిమ జర్మనీలోని సన్నకారు రైతుల ప్రతినిధి. వెస్టు ఫేలియా ప్రాంతంలో రైతులను సమీకరించి పెద్ద పార్టీని నిర్మించిన రైతునాయకుడు. పశ్చిమ జర్మనీ వ్యవసాయ మంత్రిగా వుండి, ప్రత్యేక పథకం ద్వారా జర్మనీ వ్యవసాయాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేసిన ప్రజ్ఞావంతుడు. మంత్రిగా వున్నా అధ్యక్షుపదవి లభించినా స్వయంగా నిర్మించుకున్న గృహంలోనే నివసించడానికి ఇష్టపడే నిరాడంబరజీవి. చివరకు జర్మనీ తపాలా బిళ్ళల మీద తన బొమ్మను ముద్రించడాన్ని కాదన్న ప్రజానాయకుడు. కనుకనే ఆయన ముమ్మూర్తులా రైతుబిడ్డ. అందువల్లనే ఆయన పట్ల భారత ప్రజానీకానికి ప్రత్యేక అభిమానం; ఆయనకు అందుచేతనే భారతీయులు హృదయపూర్వకమైన స్వాగతమిస్తున్నారు.

టిబెట్‌కు నేపాల్‌నుంచి పోయే సరుకులపై నిషేధం

ప్రభుత్వంఉత్తర్వు: భారత్ అభ్యర్థనకు అనుకూలంగా

ఖట్మాండు, నవంబరు 28: భారత దేశంమీదుగా నేపాల్‌లో ప్రవేశించి, అక్కడనుంచి టిబెట్టుకు ఎగుమతి చేయబడుతున్న కొన్ని ముఖ్యమైన సరుకులను, ఎట్లా ఎగుమతి చేయదానికివీలులేకుండా నేపాల్ ప్రభుత్వం భారత్ అభ్యర్థనకు అనుకూలంగా నిషేధించింది.

ఇట్టి సరుకులలో యుద్ధ కృషికి పనికివచ్చే సరుకులులేగాక, ప్రజల దైనందిన అవసరాలకు అవసరమయ్యే సరుకులుగూడా వున్నాయి.

భారత దేశంనుంచి నేపాల్‌కు చేరుతున్న సరుకుల్లో పెట్రోలియం సరుకులు, కిరసనాయిలు మొదలైన ముఖ్యమైన వస్తువులు చాలా తిరిగి టిబెట్టుకు ఎగుమతి చేయబడుతున్నాయి. చైనాతో భారతదేశం వర్తక సమాధానాన్ని పునరుద్ధరించడానికి తిరస్కరించిన అనంతరంనుంచి ఈ దొంగవ్యాపారం అధికమై పోయింది. దీనితో వర్తకులు అధికలాభాలు చెయ్యడమేగాక, సరుకును అత్యధికమైన ధరలకు అమ్ముతున్నారు.

ఇప్పుడు నేపాల్ విధించిన ఈ నిషేధం నవంబరు 14 నుండే అమలులోకి వస్తుంది.

భారతదేశంనుంచి లెప్చెంచుకొని, నేపాల్ ఇతరదేశాలకు అమ్ముతున్న సరుకులలో ముఖ్యమైనవి ఇవి: పెట్రోలియం సరుకులు; రబ్బరు సామానులు; టైర్లు; బాటరీ సెల్స్; టిటా నేటర్లు; ఇతరమైన మందులుగుండు సామగ్రి; డబ్బాలలో నిల్వచేసిన ఆహార పదార్థాలు.

ఈ పదార్థాలను నేపాల్ ఇతర దేశాలనుంచి లెప్చెంచుకున్నా వాటికి అయ్యే నిజపోద్రవ్యపు ఖర్చులను భారత దేశం భరించి, అందుకు ప్రత్యామ్నాయంగా నేపాల్ దగ్గర రూపాయి ద్రవ్యాన్ని తీసుకుంటున్నది.

ఉదాహరణకు; పెట్రోలు, కిరసనాయిలు-వీటిని భారతదేశం విదేశీ ద్రవ్యంఇచ్చి ఇతర దేశాలనుండి కొంటుంది. రూపాయి ద్రవ్యానికి నేపాల్‌కు అమ్ముతుంది.

అమెరికా రవాణా విమానాలు: చవన్ పరిశీలన

న్యూఢిల్లీ, నవంబరు 27. కొద్దిరోజుల క్రితం వచ్చిన అమెరికన్ భారీ రవాణా విమానాలను-సి. 130-రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు చూశారు. అమెరికా సేనాని కర్నల్ హార్లెస్‌టోన్ విమానభాగాలను, పనితీరును వివరించారు. తరువాత లోదుకులతో శ్రీ చవన్ విమానబల ప్రధాన కార్యాలయం సందర్శించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథంకు అపరేషన్

హైదరాబాదు, నవంబరు 27: ప్రజా పార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథానుగారికి విశాఖపట్నం కె. జి. ఆస్పత్రిలో ఆపరేషన్ జరిగి కులాసాగా వున్నట్లు తెలుస్తోంది.

చైనావారి యుద్ధవిరమణ ప్రతిపాదనలను ఎవరూ నమ్మకూడదని శ్రీ విశ్వనాథం ఆస్పత్రినుంచి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సెలెక్టు కమిటీ సమావేశం వాయిదా

హైదరాబాద్, నవంబరు 27: 1962 సంవత్సరపు పంచాయతీ సంఘాల పరిశీలక సంఘం సమావేశం వాయిదాపడింది. ఈ సమావేశం నవంబరు 30, డిసెంబరు 1 న జరుగనున్నదని వుంది.

సరిహద్దు వివాదంలో చైనా కపటనాటకం

తటస్థదేశాలకు భారతవాదం వివరణ: ప్రతినిధివర్గాలకు నెహ్రూ సూచనలు

న్యూఢిల్లీ, నవంబరు 27: చైనాతో ఏర్పడిన ప్రస్తుత సరిహద్దు వివాదంలో భారత వాదాన్ని వివరించడానికి ఆసియా-ఆఫ్రికా దేశాలలోని అయిదు తటస్థ దేశాలకు పంపుతున్న ప్రతినిధివర్గాలకు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు తగు విధమైన సూచనలు చేశారు.

1962 సెప్టెంబర్ 8 నాటి పరిస్థితిని పునరుద్ధరించినప్పుడే యీ సమస్య న్యాయంగాను సమరసంగాను పరిష్కారము కావటానికి అవకాశమున్నట్లు ఆయా దేశాలకు వచ్చిచెప్పవలసినదిగా శ్రీ నెహ్రూ వారికి బోధించారు.

సరిహద్దు వివాదంపై విదేశాంగవ్యవహారాలశాఖ ప్రతినిధి నేడు చేసిన ప్రకటన యీ భారత ప్రతినిధివర్గాలు అనుసరించగల పంథాను సూచిస్తున్నది. చైనా ప్రధాని శ్రీ చౌ-ఎన్-లై, అయా దేశాధినేతలకు పంపిన లేఖను ముందుతీసుకొని తరువాత భారతవాదం ఏమిటో వీరు వివరిస్తారు.

చైనా ప్రధాని చేసిన వాదము, యుద్ధ విరమణ ప్రతిపాదనలతో వారు జారీ చేసిన ప్రకటన, వాస్తవాన్ని పూర్తిగా వికృతీకరించి కేవలం వ్యతిరేకార్థాన్ని స్ఫురింపజేస్తున్నాయని విదేశాంగశాఖ ప్రతినిధి వివరించారు. చైనీయులు అది మంచీ యీ వ్యవహారంలో కపటవిధానాన్నే అవలంభిస్తూ ఉన్నారని మన ప్రతినిధివర్గాలవారు ఆయా దేశాలవారికి వచ్చిచెపుతారు. భారత భూభాగంమీద 1959 జనవరిలో చైనీయులు ప్రప్రథమంగా కన్నువేశారని భారత మంత్రివర్గ ప్రతినిధులు ఆసియా-ఆఫ్రికా దేశాలకు విడితిముచేస్తారు. అటు తరువాత ఒక సంవత్సరానికి ఉభయపక్షాల అధికారులు కలుసుకున్నప్పుడు 50 వేల చదరపుమైళ్ల భారత భూభాగం తమదనే వింత వాదాన్ని చైనీయులు ప్రతిపాదించారు.

ప్రస్తుత పోరాటం మరింత విస్తరిల్లకుండా నిరోధించాలనే ఆదుర్దాలో యీ మిత్రదేశాలు, ప్రస్తుత వివాదములో 'ఏది సబబు' ఏది అసబబు "ఏది న్యాయము' ఏది అన్యాయము" అనే విషయాన్ని పక్షమర్మకంగా పరిశీలించవలసి వుంటుందని భారత ప్రతినిధులు ఆసియా-ఆఫ్రికా దేశాల అధిపతులకు ముఖ్యంగా సూచిస్తారు. తటస్థదేశాల సమావేశం కొలంబోలో ప్రారంభమయ్యేనాటికి, చైనా మోసాన్ని, దుర్మార్గాన్ని కపటతంత్రాన్ని ప్రపంచానికి బహిర్గతంచేసి జనులకు తెలియటానికి భారతదేశం తన వద్దగల సమస్త సాక్ష్యాధారాలను ఉపయోగిస్తుంది. చైనాగూడా ఈదేశాల్లో తన వాదాన్ని విధిగా ప్రచారం చేస్తుందనీ పరిశీలకులు, యీ ఉభయవాదాలను నిష్పక్షపాతంగా పరిశీలించినప్పుడు భారతవాదంలోని విశదత బోధపడగలదని ఆశిస్తున్నారు.

చైనా యుద్ధవిరమణ ప్రతిపాదనలలోని అనేక సందిగ్ధాంశాలకు పెకింగ్ నుంచి వివరణలు అందినప్పటికి చైనా ప్రభుత్వానికి సమాధానం పంపేముందు భారతప్రభుత్వం అంతిమతురతి చూపటం లేదని ప్రస్తుతి సూచనలనుబట్టి భావించవలసి వస్తున్నది.

భారతప్రభుత్వం చైనా భారత సరిహద్దు వివాదాన్ని కావాలని పరిష్కరించకుండా ఉంచిందనటం శుద్ధ అబద్ధం. 1957 లో భారత భూభాగంలోకి చొచ్చుకొని రావటంద్వారా చైనా ప్రభుత్వం యీ సమస్యను సృష్టించే వరకు నిజానికి సరిహద్దు సమస్య అసలే లేదు. అతర్వాత రెండు సంవత్సరాలకు భారతభూభాగానికి చెందిన సువిశాల ప్రాంతాలు తమవేనంటూ చైనా వాదించ నారంభించింది. అంతవరకు భారత ఉత్తర సరిహద్దు పరమప్రశాంతంగా వుంటూవచ్చింది.

గత అయిదు సంవత్సరాలలోను చైనా సైన్యాలు, లడక్‌లోని భారత భూభాగంపై నిర్విరామంగా దురాక్రమణసాగిస్తూ ఏనాడో సుస్పష్టంగా నిర్ణయించబడిన యీసరిహద్దును, బలప్రయోగంతో ఏకపక్షంగా తమంతట తామే మార్చివేశాయి.

ఈ సంఘర్షణలపై ఉభయ ప్రధానుల మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలలో చైనా ప్రధాని ప్రప్రథమంగా 1959 సెప్టెంబరు 8 న 50 వేల చదరపుమైళ్ళ భారతభూభాగం తమదైనట్లు పేర్కొన్నారు. అతరువాతగూడా వారు యీ సరిహద్దు వివాదాన్ని సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకుందామని ఒక వైపు చెబుతూనే అవతల, భారత భూభాగాన్ని అక్రమంగా ఆక్రమిస్తూ వచ్చారు.

ఈవిధంగా 1961 జూన్ నాటికి 1958 లో తామున్న ప్రదేశంనుంచి 70 మైళ్లు భారత భూభాగం లోపలికి చైనీయులు చొచ్చుకొనివచ్చారు. వారప్పుడు, చిప్ చాప్ లోయ ఎగువభాగంలోను వ్యాగ్లు, డెంబుకురులవద్ద గస్తీ కేంద్రాలు నెలకొల్పుకున్నారు. పిమ్మట యీ కేంద్రాలను చెమకతిట్టువగల స్థావరాలతో కలుపుతూ రోడ్డు వేసుకున్నారు. 1962 లో సుందోవద్ద వారొక సైనిక స్థావరాన్ని స్థాపించి కొరవాన్ లోయ పొడుగునా రోడ్డు నిర్మించారు. ఈ రంగంలో 1962 జూలై, సెప్టెంబర్ మధ్య 32 స్థావరాలు కొత్తగా నెలకొల్పబడ్డాయి.

ఒకవైపు చైనా, యీ విధంగా రెచ్చగొట్టుతున్నప్పటికీ భారత ప్రభుత్వం శాంతియుతంగా యీ వివాదాన్ని పరిష్కరించుకుందామనే ఉద్దేశ్యంతో యీ ఉద్రిక్తతను తగ్గించవలసినదిగా చైనా ప్రభుత్వాన్ని అనేక సార్లు కోరింది. భారతప్రభుత్వం చేసిన యీ ప్రయత్నం చైనా మొండితనం వల్ల విఫలమైపోయింది.

"శాంతి పేరుతో భారతదేశాన్ని బెదిరించటమే" చైనీయులు ఇటీవల చేసిన ప్రకటన పూర్తి అర్థం ఇదిమోదమని స్పష్టంగా తెలుస్తూనే ఉన్నప్పటికీ, ప్రపంచంలో దానిని గూర్చి వారు చేస్తున్న ప్రచారాన్ని చూచి చాటుగా పైకి మెచ్చుకోక తప్పదు.

ఏదో ఒక పిడివాదాన్ని సూత్రంగా పట్టుకుని ప్రేలాడుతూ, అంతర్జాతీయ సంబంధాలలో అట్టే అనుభవం పొందని చైనా నాయకులు కొన్ని కొన్ని విషయాలలో ఎత్తులు పన్నడంలో అద్భుతమైన చాకచక్యం చూపించారు. భారతదేశంలో ఈ కుయుక్తులను మోసపోయేవారు ఎవరూ లేరు. కాని విదేశాలలో అసలు విషయం తెలియని అమాయకులు మోసపోయే అవకాశం ఉంది. అసలు ఈ శాంతిదండయాత్ర అనటంతోటే వారి సుద్దేశించి మొదలు పెట్టిందే.

చైనా ప్రతిపాదనలు బట్టి రాబట్టలంతోటే, రాజధాని నగరంలో విదేశీ దౌత్యవర్గాలకు కలిగిన అభిప్రాయాన్ని ఒక సూచికగా గ్రహిస్తే చైనా ప్రతిపాదనలు భారతదేశానికి ప్రముఖం పంపటం వంటిదికాదని, ఉదారంగాచేసిన శాంతిప్రతిపాదన అని అనిపించవచ్చు. అంతేకాదు. భారతదేశంపై ఆక్రమణంగా, పచ్చిగా చైనా దురాక్రమణజరిపినవిషయం, ఈ దురాక్రమణ ఫలితంగా అనేక వేల ప్రాణాలు బలిఅయిపోయిన పరిస్థితి మరవింపచేయటం కూడా సంభవమే. చైనా భారతదేశం మీద దండయాత్ర జరిపి నెలరోజులైన తరువాతకూడా శ్రీ చౌ ఎన్ లై తన సూత్రి పథకాన్ని భారతప్రభుత్వం ఎందువల్ల అంగీకరించటం లేదో, అందుకు కారణాలు ఏవిటో విదేశాలవారికి అంతుపట్టలేదు. ఇప్పుడు చైనా బలదర్పంతో యుద్ధవిరమణ ప్రతిపాదన చేస్తోంది. ఈ ప్రతిపాదన పరిశీలించి, వెనుకటి ప్రతిపాదనలకన్నా చాలా అధ్వాన్నంగా ఉన్నదని విదేశీయులకు అంతా తేలికగా నమ్మకం కుదరదు. తాజా ప్రతిపాదనలలో ని మరతులు ప్రకారం శాంత్యాన్య పరిహద్దు ప్రాంతంలో తమ సేనలు వెనక్కు మళ్ళిన తరువాత లొండేలా పర్వతపాదాలనుంచి తాగ్లా పర్వతి పాదాలనుంచి భారతసేనలు రా ప్రయత్నించినట్లయితే అయితే పంపిన ఆహ్వానాన్ని కొంబోడియా అధిపతి ప్రిన్స్ నొరోడోమ్ సిహనౌక్ సమావేశానికి ప్రాథమిక ఏర్పాట్లు చేయడానికి శ్రీ కెనెడీ ప్రెస్ కార్యదర్శి శ్రీ ప్రియర్ సాలింగర్ వాషింగ్టన్ వెళ్లారు.

నిరంతరపోరాటం

చైనా ప్రతిపాదనలు

* కృష్ణ భాటియా *

మళ్ళీ తీవ్రంగా దెబ్బతీసామని చైనా బెదరిస్తోంది. చైనాసేనల తిరోగమనానికి సంబంధించిన ఈ అంశంపై చైనాప్రభుత్వం బహుశా బుద్ధిపూర్వకంగానే అస్పష్టంగా ఈప్రకటన చేసింది. వెనుకటి ప్రతిపాదన ప్రకారం భారతసేనలు 20 కిలోమీటర్లు ప్రాంతాన్నే ఖాళీచేయవలసి ఉండగా, ఇప్పటికి ఈ కొత్త ప్రతిపాదనల ప్రకారం ఇంనుమించు మొత్తం నీఫాలో ఎక్కడా భారతసేన అడుగుపెట్టే అవకాశం ఉండదని అర్థం. చైనేంబగు రవ లేదీ వాటి పరిహద్దుకు కూడా ఇంకా వెనక్కి వెడతామని చైనావారు గొప్పగా చెబుతున్నారు. ఏకోణంగా శాంతిని స్థాపించాలనే చైనా ఆదుర్దాగా ఉన్నదనీ, అందుకనే భారతవాదాన్ని సంపూర్ణంగా అమోదిస్తోందనీ ఒక దురభిప్రాయాన్ని కలిగించడానికి ఈ ఎత్తువేసింది. భారతసేనలు, ఇదివరకు ప్రత్యేకంగా తమ అధీనంలో వున్న సరిహద్దుకు తిరిగి రావచ్చా అన్న విషయం చైనా ప్రతిపాదనలో స్పష్టంగా లేదు నీఫానికి అలా రా కూడదనే ఇంచులో ఖచ్చితంగా కనిపిస్తోంది.

అంతేకాక పెకింగ్ ప్రకటనను పరిశీలించినట్లయితే వారు ఆక్రమమనిపెట్టుతున్న మెక్‌మాహన్ రేఖ మన మ్యాపులలో ఉన్న రేఖకు చాలా దక్షిణంగా ఉంది. చైనీయుల మెక్‌మాహన్ రేఖ భాగ్యా పర్వతంవద్ద కూడా లేదు. ఇంకా దాదాపు దక్షిణంగా ఫామ్ కాయూ వరకు ఇవతలే ఎక్కడో ఉంది. (ఈ నామ్ కాయూ వద్దనే చైనీయులు కేదులాంగ్ వద్ది అంటున్నారు).

ఈతే మ్యూరంగంలో భారత ప్రభుత్వం తన సరిహద్దు రక్షణ స్థావరాలను నిర్మాణంచేసి, బారాహోతీ వద్ద దాదాపు 2500 అడుగుపుమైళ్ల ప్రాంతం ఖాళీ చెయ్యాలని చైనా పటుబడుతోంది. లడక్‌లో భారతదేశం ఇదివరకటి 43 స్థావరాలను మళ్లీ నిర్మించుకొనడానికి చైనా ఒప్పుకోవటం లేదు. ఇటీవల దండయాత్రలో చైనా ఈ 43 స్థావరాలను ఆక్రమించింది. లడక్ రంగంలో 1960 లో తాము పేర్కొన్న సరిహద్దువే సాక్షాత్తు తమ అధీనంలో ఉన్న సరిహద్దుగా నిరూపించాలని చైనా ప్రతిపాదనల తాత్పర్యం. ఈ అక్టోబరు 24 న లేదీన వారు చేసిన ప్రతిపాదనల ప్రకారం, చైనా సేనలు 20 కిలోమీటర్లు తిరోగమించటమంటే 1956 లో సాక్షాత్తు వారి స్వాధీనంలో ఉన్న సరిహద్దు వెనుకకు వెళ్ళవలసి ఉంటుంది. చైనా ప్రతిపాదనను భారతదేశం అంగీకరిస్తే అటు నీఫాలోనూ, ఇటు లడక్‌నూ విశాలమైన భూభాగాన్ని విస్తృతమండలంగా మార్చివేసినట్లు అవుతుంది. ఈ యుద్ధవిరమణ ప్రతిపాదన చేయటంలో చైనా ఉద్దేశం, విస్తృతమైన ప్రాంతం స్వాధీనం చేసి, తన సేనలకు రక్షణ కల్పించాలని కోరడం. ఇంతకన్నా పెద్ద ఉద్దేశ్యాలే ఉన్నాయి. ఒకవేళ సోవియట్ వత్తిడివల్లగాని, నాయకత్వంకోసం కమ్యూనిస్టు రాజ్యకూటమిలో జరుగుతున్న అంతఃకలహంవల్లగాని చైనా ఇప్పుడీ ప్రతిపాదనచేసి ఉండవచ్చు. సోవియట్ సెంట్రల్ కమిటీని తృప్తిపరచాలన్న యత్నంకూడా అయిఉండవచ్చు. అదీకాక భారతి ప్రజలలో ఉద్వేగాన్ని సమైక్యతను పడలగొట్టి భారతదేశానికి మిత్రులుగా ఉంటున్న కమ్యూనిస్టు దేశాలలో గందరగోళం సృష్టించాలనికూడా చైనా ఉద్దేశ్యం అయిఉండవచ్చు.

ఈ సందేహాలకు సమాధానం కొన్ని సంవత్సరాల క్రితం మావ్-సే-టుంగ్ చేసిన ఒక ప్రకటనలో స్ఫురిస్తుంది. "దండయాత్రి ఆత్మరక్షణ ఒకదాని తరవాత ఒకటి అనుసరించటమే మనయుద్ధతంత్రం" అని ఆయన వ్రాశాడు. దానినిపట్టి మళ్ళీ తాము అనుకున్నప్పుడు దండయాత్రి పునః ప్రారంభించడానికి వీలుగా చైనా కమ్యూనిస్టులతో ఈతాజా ప్రకటన చేసిందని గమనించాలి.

* * *

ఈ యుద్ధంలో భారతదేశం నెగ్గినట్లయితే (అంతిమవిజయం మనదేనని వాస్తవికం) వలాంగ్, జొండీలాల పతనం కీడులో పేలు అనే చెప్పాలి. (ఇవి పడిపోవటంవల్ల భారతదేశం పట్టుదల, కృతనిశ్చయం మరింత తీవ్రతరం అయిందని రచయిత భావం.) చిర కాలంగా "భాయి, భాయి" నినాదాలలో మా, సహజీవన సిద్ధాంతంలోనూ మునిగితేలిన మనస్సులకు (ప్రభుత్వం కానివ్వండి, ప్రజలు కానివ్వండి) బలీయమైన పొరుగురాజ్యం భారీఎత్తున ప్రారంభించిన యుద్ధంయొక్క అంతర్గతాలు [illegible] కలుగుతాయి. [illegible] ఇవ్వడానికి [illegible] తెస్తుంది. "భారతదేశం ఇంతవరకూ కోల్పోని సాధన సామగ్రిని సంపాదించడానికి మనం కాయకష్టాలు ప్రయత్నించామని మీరు మేమీ ఇవ్వగలరా? పోరాటానికి సంబంధించిన విశదాలేమైనా చెప్పగలరా?" అని ఆయన శ్రీ మాక్మిలన్‌ను ప్రశ్నించారు.

శ్రీ మాక్మిలన్: "మనం తొందరగా పంపగలిగిన సామగ్రులన్నిటినీ పంపాము. భారతప్రభుత్వం ఈ సహాయానికి కృతజ్ఞత చూపుతుందనే నేను భావిస్తున్నాను. ఇక పోరాటానికి సంబంధించినంతవరకు పరిస్థితి విస్పష్టంగా తెలియలేదు.

సింహళం ఆహ్వానానికి సిహనౌక్ అమోదం

హాంకాంగ్, నవంబరు 27: భారత-చైనా సరిహద్దు వివాదం పరిష్కరించడానికి ప్రయత్నించే నిమిత్తం కొలంబోలో జరుగనున్న ఆగ ఆఫ్రికా-ఆసియా రాజ్యాల సమావేశానికి హాజరుకావలసిందని కోరుతూ సింహళ ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని కాంబోడియా అధిపతి ప్రిన్స్ నొరోడోమ్ సిహనౌక్ అమోదించారని నవచైనా వార్తా సంస్థ నేడు తెలియజేసింది.

డిసెంబరు 19, 20 లలో కెనెడీ మాక్మిలన్ల సమావేశం

బహామాస్‌లో ఏర్పాటు: చైనాదండయాత్ర దృష్ట్యా ప్రపంచ సమస్యల పరిశీలన

వాషింగ్టన్, నవంబరు 27: అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ, బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ ప్రపంచసమస్యలను సమీక్షించటానికి డిసెంబర్ 19, 20 తేదీల్లో బ్రిటిష్ వలసరాజ్యం బహామాస్‌లో సమావేశం కానున్నారని అధ్యక్షభవనం నేడు ప్రకటించింది.

లండన్‌లోకూడా ఈ విషయమై ప్రకటన వెలువడింది.

శ్రీ కెనెడీ జనవరి 1961లో అధ్యక్షపీఠాన్ని అలంకరించిన తర్వాత పరిధి పురిమధ్య జరుగనున్న అవసరసమావేశమిది.

వారు చర్చించబోయే అంశాలలో క్యూబా సంక్షోభం, భారత సంక్షోభం, ఆర్థికవ్యవస్థ ప్రపంచ పరిస్థితి పరిశీలన ప్రధానాంశాలుగా ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు. సమావేశానికి వారు ప్రాతిపదికగా పశ్చిమ సంబంధాలపై ఈ సంఘర్షణల ప్రభావం, కమ్యూనిస్టు కూటమిపై వాటి పరిణామాలను గురించి తీర్మానాలకు రాగలరు. వారు చర్చించబోయే ఇతర అంశాలలో (1) బెర్లిన్ సమస్య (2) బిరోహా సమస్య విపణిలో బ్రిటన్ చేరికసమస్య (3) జాతోరక్షణ, రాజకీయ సమస్యలు ఉంటాయని భావిస్తున్నారు.

ఈసమావేశానికి ప్రాథమిక ఏర్పాట్లు చేయడానికి శ్రీ కెనెడీ ప్రెస్ కార్యదర్శి శ్రీ ప్రియర్ సాలింగర్ వాషింగ్టన్ వెళ్లారు.

జనరల్ కౌల్

ఇంకా నీఫాలోనే వున్నట్లు ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 27: జనరల్ కౌల్ను నీఫాప్రాంతం సేనాధిపత్యం తొలగించిన వార్త సరికాదని, ఆయన ఇంకా నీఫాలో ఆ పదవిలోనే వున్నారని భారత విదేశాంగశాఖ ప్రతినిధి నేడు విలేఖరులతో మాట్లాడుతూ విశదంచేశారు.

నీఫా, లడక్ రంగాలలో పెద్ద మార్పేమీ లేదని, నీఫాలో చిక్కుపడిన భారతసైనికులు ప్రధాన స్థావరాలకు తిరిగి వస్తున్నారని కూడా ఆయన తెలియజేశారు.

భారత్‌కు సహాయం: కామన్వెల్త్ రాజ్యాలతో బ్రిటన్ మంతనాలు

కామన్స్ సభలో మాక్మిలన్ ప్రకటన

లండన్, నవంబరు 27: భారత దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిస్థితికి సంబంధించిన అన్ని అంశాలను గూర్చి బ్రిటన్, అమెరికన్ ప్రతినిధి వర్గాలు భారత ప్రభుత్వంతో చర్చిస్తున్నాయని ప్రధానమంత్రి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ నేడు కామన్స్ సభలో తొందరపడుతున్న సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా తెలియజేశారు.

"ఈ ప్రతినిధివర్గాల పర్యటనలు సమాప్తమయ్యాక ప్రస్తుత అసాధారణ పరిస్థితిలో మనం భారత దేశానికి ఎంత ఎక్కువగా సహాయ పడకలమో స్పష్టంగా తెలుస్తుంది. కామన్వెల్త్ రాజ్యాలతోనూ, తదితర రాజ్యాలతోనూ ఎట్టి పక్షమూ చేసిన జరపాలో కూడా అవగాహన అవుతుంది." అని వారు విశదం చేశారు.

ప్రధాని శ్రీ నెహ్రూతోనూ, పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్ ఖాన్‌తోనూ కూడా తరచుగా సమాలోచనలు సాగిస్తున్నామని శ్రీ మాక్మిలన్ చెప్పారు. "భారత దేశానికి ఆత్మరక్షణకు కావలసిన వచ్చే సహాయం చేయడానికి సంసిద్ధత చూపిన ఇతర కామన్వెల్త్ రాజ్యాల ప్రధానమంత్రులతో కూడా నేను మంతనాలు సాగిస్తున్నాను." అని కూడా వారు అన్నారు.

మరికొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ భారతదేశం బ్రిటన్ ప్రభుత్వాన్ని ఆహార పదార్థాలు కొరతలేదనీ బ్లడ్ ప్లాస్మాయూనిట్లు కోరగా వాటిని అందజేయటం జరిగిందనీ తెల్పారు.

ఆయుధాల సరఫరా విషయంలో బ్రిటన్, భారతదేశాల మధ్యకుదిరిన ఒప్పందం పట్ల లేబర్ ప్రతిపక్ష నాయకుడు శ్రీ హుగ్ గెయిట్‌స్కెల్ హర్షం వెల్లడించారు. "భారతదేశం ఇంతవరకూ కోరిన సాధన సామగ్రిని సంపాదించడానికి మనం శాయశక్తులా ప్రయత్నించామని మీరు హామీ ఇవ్వగలరా? పోరాటానికి సంబంధించిన వివరాలేమైనా చెప్పగలరా?" అని ఆయన శ్రీ మాక్మిలన్‌ను ప్రశ్నించారు.

శ్రీ మాక్మిలన్: "మనం తొందరగా పంపగలిగిన సామగ్రులన్నిటినీ పంపాము. భారతప్రభుత్వం ఈ సహాయానికి కృతజ్ఞత చూపుతుందనే నేను భావిస్తున్నాను. ఇక పోరాటానికి సంబంధించినంతవరకు పరిస్థితి విస్పష్టంగా తెలియలేదు.

పాకిస్తాన్‌కు సహాయం

రాయబారి ప్రకటన

కరాచీ, నవంబరు 27: పాకిస్తాన్‌కు ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని అమెరికా తగ్గించలేదని, అట్లా తగ్గిస్తున్నట్లు కొన్ని పత్రికలలో పడిన వార్తలు నిరాధారాలని పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి, అమెరికా సహాయ ధన నిర్వహణాధికారి సమిష్టిగా ఒక ప్రకటన చేశారు.

పాకిస్తాన్ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక నిర్వహణకు అమెరికా ఇంతవరకు 50 కోట్ల డాలర్ల సహాయం ఇచ్చిందని, ఈ సహాయాన్ని ఇంకా ఇస్తుందనికూడా వీరు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

హేస్రీ ★ ★ కార్ల్ అండర్సన్



ఎండలో తూర్పుంటే
మంచి రంగు వస్తుంది!

అవునా! కట్టుమాత్రం
కొంచెం కాబాదుకోవాలి!

ఒళ్లంతా ఎండ
తగలకపోతే ఎట్లా!

ముందుచేతి కళ్లు చెబుతు
వెనకట్ల వచ్చినట్లున్నాయే!

మద్రాసులో రక్షణ నిధి వసూళ్లు

రు 1 కోటి 30 లక్షలు

మద్రాస్, నవంబరు 28: జాతీయ రక్షణనిధికి మద్రాస్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిద్వారా నేరిన విరాళాలు సుమారు 1 కోటి 30లక్షలు వుంది.

పేదు మద్రాస్ పశ్చిమకారక్షేత్రం భూమి తెలుపుబ్యాంకు తిరుపూర్ బ్యాంకు అప్పుతీయడం క్రిస్టియన్, యస్. రామలింగం రు 2½ లక్షల చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు.

సభాపతి శ్రీ ఎం. చెల్లపాండ్యన్ రెండవదఫా రు 1210 లు ఇచ్చారు.

శ్రీ హరిమన్ సేఠీ (ముక్కుదాల్) రు 9 వేలు, పందలూరు పాండియన్ మోటారు ఫాక్టరీ కార్మికులు, సిబ్బంది రు 6001లు ఇచ్చారు. మునిఆర్డరుద్వారా రు 4812 లు అందాయి

'రిసైన్స్' 10 పత్రికలు రు 000 లను రక్షణనిధికి ఇచ్చారు.

ముత్తైయువ విరాళం

మాంగళ్యం తప్ప తక్కిన నగలన్నీ

పెంగుబూరు, నవం 27: పాలన్నూర్ గ్రామానికి చెందిన శ్రీమతి సరస్వతిమ్మ తన ముత్తైయువు మంగళ సూత్రాలు మినహా తక్కిన తన అన్ని నగలను రక్షణ నిధికి విరాళంగా ఇచ్చారు.

దేశంలో తన సోదరీమణులందరు తన లాగే దేశరక్షణ తోడ్పడగలరని తాను ఆశిస్తున్నానని కూడా ఆమె అన్నారు.

చైనా శాంతి ప్రవచనాలకు మోసపోరాదు

శ్రీ నిజలింగప్ప హెచ్చరిక

(స్వకీయ విలేఖ)

పెంగుబూరు, నవంబరు 26: చైనా శాంతి ప్రవచనాలకు మనం మోసపోరాదు. రక్షణ ఏర్పాట్లను మనము కొనసాగించడం అవసరం. ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా వుండాలి. ఈ మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప పేదు హెచ్చరించారు.

మద్రాసు వార్తలు

మహాబలిపురానికి ప్రత్యేక బస్సులు

మద్రాస్, నవంబరు 27. రాష్ట్ర రవాణాశాఖవారు డిసెంబరు 1 నుండి ఆదివారాలు, ప్రభుత్వ సెలవుదినాలలో నగరము నుండి మహాబలిపురమునకు ప్రత్యేక బస్సులను నడుపనున్నారు.

రెండుబస్సులు, ఒకటి మామూలు, రెండవది ప్రత్యేక విలాసయాత్రా బస్సులు) పారిస్ కార్నరు నుండి బయలుదేరి రాత్రి 7,8 గంటలకు బయలు దేరి రాత్రి 7,8 గంటలకు తిరిగి వస్తాయి. దానుపాటు విలాసయాత్రి ప్రత్యేక బస్సుకు గార్డులు, మామూలు బస్సుకు గార్డులు చార్జి నిర్వహించారు. 6 నెలలు ముందుగా టికెట్లు కొనుక్కోవచ్చు.

జిల్లాకలెక్టర్ల సమావేశం

రక్షణకార్యక్రమానికి సంబంధించిన విషయాలను నిర్వహించడానికి గాను జిల్లాకలెక్టర్ల సమావేశము నవంబరు 29వ మద్రాస్‌లో జరుగుతుంది.

జాతీయక్రమశిక్షణ కార్యక్రమం

జాతీయక్రమశిక్షణ కార్యక్రమం క్రింద మాధ్యమిక ఉన్నతిపాఠశాలలో శిక్షణఇచ్చుటకు 600 మంది అధ్యాపకులను తయారుచేయుటకు ఒక కేంద్రమును మద్రాస్ ప్రభుత్వమువారు ఏర్పాటు చేస్తున్నారు. ఈకార్యక్రమము జనవరి 1 నుండి వీలైతే ఇంకా ముందుగానే అమలు జరుగుతుంది. ఈ శిక్షణకార్యక్రమము కళాశాలలో యస్. పి. సి. అర్హతలకు అనుగుణముగావుంటుంది.

టెన్నిస్‌లో ప్రావీణ్యం

ఒసూనా సూచనలు

మద్రాసు, నవంబర్ 27: టెన్నిస్‌లో ప్రావీణ్య ప్రమాణవృద్ధికి మ్యాచ్ సమయంలో తీర్చుకునేటటువంటి కార్యక్రమం అనులుపర్చడం అత్యావశ్యకమని డేవిస్ కప్ టెన్నిస్ పోటీలలో అమెరికా, స్వీడెన్‌లపై మెక్సికో విజయానికి ప్రధానకారకుడైన శ్రీ రాఫెల్ ఒసూనా పేర్కొన్నారు.

డిసెంబరు 1-వ తేదీనుంచి మూడు రోజులపాటు మద్రాసులో భారత్-మెక్సికోలమధ్య జరిగే డేవిడ్ కప్ అంతర్ మండలం ఫైనల్ పోటీ ప్రారంభమవుతున్న సందర్భంలో టెన్నిస్ సంఘం గౌరవ కార్యదర్శి డాక్టర్ ఎస్. రాజన్ ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రపంచ టెన్నిస్ పటంలో మెక్సికో ప్రముఖస్థానం వహించడానికి దారితీసిన పరిస్థితులను వివరించి ఏ రీతిలోఅయినా టెన్నిస్‌లో ప్రావీణ్యవృద్ధికి సూచనలు చేశారు.

మెక్సికోలో జట్టులోని మేటిఆటగాడైన ఒసూనా సమాధానాల సంక్షిప్త స్వరూపమిది:

నేను 17 వ ఏట టెన్నిస్ ప్రారంభించాను. ఆరేళ్ళనుంచి ఆడుతూవున్నాను. రెండుమూడేళ్ళనుంచి అంతర్రాష్ట్రీయ ఖ్యాతి గడించి ప్రముఖస్థానం వహించివున్నాను. టెన్నిస్ కాక ఫుట్‌బాల్, వాలీబాల్, సాఫ్ట్‌బాల్, చెస్ బాల్, ఇంకా అనేక ఆటలు ఆడుతాను. టెన్నిస్ ఆటలో నేను అత్యద్భుతవేగం గడించడానికి ఇన్ని ఆటలలో ప్రవేశం ఒక కారణమైవుండవచ్చు. నిత్యశిక్షణ మరొక కారణమైవుండవచ్చు.

మెక్సికోలో జూనియర్ లలో టెన్నిస్ పట్ల ఆసక్తి అధికమౌతున్నది. మెక్సికన్ టెన్నిస్ ఫెడరేషన్ జూనియర్ లకు అనేక టోర్నమెంటులు ఏర్పాటుచేస్తున్నది. స్కూల్ దశనుంచి శిక్షణ, ప్రాణం వుంటే ఏదశలనికైనా టెన్నిస్‌లో మాటుం వుంటుంది.

ఆటగాళ్లు రోజూ ఒకగంట మొదలు రెండుగంటలవరకు, వీలైనంతి ఎక్కువగా ప్రాక్టీసు చెయ్యాలి అప్పుడే శిక్షణదార్ఢ్యం, ఆటలో పటిమ పెరుగుతుంది.

మెక్సికోలో జూనియర్ లకు 40-50 మందికి కలిపి శిక్షణనిస్తారు. వారిలో మెరికలవంటివారు అసాధారణస్థాయిలో పోటీ చేస్తూవుంటారు. అందుకు సరిపడిన పటిమ చూపినవారికి టోర్నమెంటు ప్రాక్టీసు ఇస్తారు. ఆటగాళ్ళు ఖర్చులు భరించవలసిరావడంలేదు.

చౌతో నేపాల్ రాయబారి

పెకింగ్, నవంబరు 27: నేపాల్ సంచార రాయబారి శ్రీ కృష్ణికేశ్ మానేదు చైనాప్రధానికలుసుకున్నారు. వీరి సమావేశం అతి ఆర్ద్రంగా జరిగిందని ప్రకటన వెలువడింది.

చైనా దండయాత్రను తిప్పికొట్టడానికి ప్రధానమంత్రి దృఢనిర్ణయం

స్వాతంత్ర్య రక్షణకు ఇతరులమీద ఆధారపడి లాభంలేదని హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 27: చైనా దురాక్రమణ భారత్‌ను జాగ్రత్తం చేసి కనువిప్పు కలుగజేసిందని. ఇక మీదట భారత్ ప్రమత్తతతో వుండి వలలో చిక్కుకొనకుండనేది నసేమిరా జరగదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ నొక్కి వక్కాణించారు.

ఎంతకాలమైనా పట్టేది, ఎంతిక్కయినా ఆయ్యేది చైనా పనులను ఎదుర్కొనక తీగుతామన్నవ్యూహం భారత్‌పై దురాక్రమణ తిలపెట్టలేకుండా రక్షణ పాటవాన్ని పెంపొందించితీరుతాము" అని శ్రీ నెహ్రూ విశదపరిచారు.

